# వరాహ మిహిర జాతక పద్ధతి



మోహన్ పబ్లికేషన్స్, రాజమహేంద్రవరము



# వరాహమిహిర
# జాతకపద్ధతి
## (బృహజ్జాతక పద్ధతి)

ప్రప్రథమముగా సంస్కృతమునుండి తెలుగులోనికి
అనువాదము చేయబడిన క్రీ.శ.7వ శతాబ్ధపు
ఆదిత్యదాసు తనయుని ప్రణీతమైన ఉత్తమ జ్యోతిష గ్రంథము.


గ్రంథకర్తలు :

P. K. సుదర్శన్ జ్యోతిష పండిట్ (కేరళ)

'వాస్తుసింహ' 'దైవజ్ఞరత్న' 'వాస్తు మహామహోపాధ్యాయ'

A. ఉమామహేశ్వర రావు, B.Sc.,



ప్రకాశకులు : ☎ 246 2565

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదురుగా,

కోటగుమ్మం, రాజమహేంద్రవరము-1



కాపీరైట్



2016 వెల : 200-00



**Like us on follow Face book / Mohan publications**
**google play android app / Mohan publications**
**www.granthanidhi.com / *www.mohanpublications.com***
***e-books at :- www.kinige.com newshunt app...***

# వరాహమిహిర జాతక పద్ధతి

## (బృహజ్జాతక పద్ధతి)

గ్రంథకర్తలు :
జ్యోతిష పండిట్ కీ॥శే॥ P. K. సుదర్శన్ కేరళ
వీరి శిష్యులు :
వాస్తుసామ్రాట్, దైవజ్ఞరత్న, వాస్తుసింహ,
వాస్తుకళావిశారద, మహామహోపాధ్యాయ, జ్యోతిషపండిట్
**అలుగులశెట్టి ఉమామహేశ్వరరావు**, B.Sc.,
5సి ది ఎంబసి అపార్ట్‌మెంట్ అశోక్‌నగర్,
3వలైను,గుంటూరు - 2
ఫోన్స్ : 2234544, 98480 88555, 94406 44222

మొదటి ముద్రణ : 1996
మలి ముద్రణ : 2005

© సర్వహక్కులు ప్రకాశకులవి :

**మా ఇతర గ్రంథములు:**

- కేరళ జ్యోతిష రహస్యములు
- శ్రీమానసాగరీ జాతకపద్ధతి
- జ్యోతిష బ్రహ్మరహస్యములు
- నక్షత్ర విశేష ఫలితములు
- వాస్తుశాస్త్రరహస్యములు
- వాస్తుశాస్త్రరహస్యసూక్తులు
- ప్రశ్నఅనుష్ఠాన పద్ధతి (ముద్రణ)
- మనుష్యాలయ వాస్తు (ముద్రణ)

ప్రకాశకులు :
**మోహన్ పబ్లికేషన్స్**
కోటగుమ్మం, రాజమహేంద్రవరము - 533 101.

ఈ పుస్తకమునకు సర్వహక్కులు నందిని పబ్లిషర్స్, గుంటూరు వారి నుండి మేము పొందియున్నాము ఇందులోని విషయములు ఇతరులు ప్రచురించుట, అనువదించుట చేసిన యెడల వారు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులు అగుదురు. –మోహన్ పబ్లికేషన్స్

# ముందుమాట

**జ్యోతికల్ప నిరుక్తంచ, శిక్షావ్యాకరణం తథా**
**చందోవి విజిరేతాణి, షడాంగాని విధుశృతే !**

సృష్టి ఆరంభమునందు సదాశివ ప్రజాపతి చెప్పబడియున్న వేదములకు అవయవములే జ్యోతిషశాస్త్రము, కల్పం, నిరుక్తం, శిక్ష, వ్యాకరణం, ఛందస్సు శాస్త్రములు.

బ్రహ్మాండమునందు స్థితిచేయుచున్న సకలస్థావర జంగములను జనింప చేయునది, నశింప చేయునది కాలమే. ఆకాల బేధములకు కారణము సూర్యాది నవగ్రహముల పరివర్తనమే. కాలచక్రము అనంత నిర్వికార బ్రహ్మములనుండి ఉత్పత్తి అయినది. ఆ బ్రహ్మాండము ధృవుడు, ప్రకృతి, సూర్య, చంద్ర, భూమి మొదలగు గ్రహములు, నక్షత్రములు సకల చరాచర వస్తువులు, ఈ కాల చక్రమునుండి జన్మించినవే. వాని అవస్థలు కాలచక్రముననుసరించి యున్నవి. దీనిని ఆధ్యాత్మిక దృష్టితోకాక, మాంస చక్షువులతో చూచుట చాలా అసాధ్యము.

సనాతనుడు, సర్వాంతర్యామి, నిర్వికార పరబ్రహ్మమైన ఆ దివ్య యాంత్రికుడు బ్రహ్మకటాహమను యంత్రశాలయందు ఎల్లప్పుడు కాలచక్రమును త్రిప్పుచున్నాడు. అందు బ్రహ్మాండాది సకల వస్తువులు తిరుగుచూ ఉన్నవి. అందుమూలముగ పలురకముల ఆకృతి, ప్రకృతి, కాలవ్యత్యాసము సుఃఖ దుఃఖాది భేదములు మొదలగు అన్ని ప్రకృతి ధర్మములు కలుగుచున్నవి.

ఈ కాలచక్రమే జ్యోతిచక్రము. ఇందులో మహారాజ్యమే బ్రహ్మాండము. ఇందు ప్రధాన విభాగములు సౌరరాశిచక్రము, చంద్రరాశి చక్రము. వీటిమార్గ వృత్తములందు ఉచ్చము, మూల త్రికోణము, స్వక్షేత్రము అధిపతులు క్షేత్రము, బంధుక్షేత్రము, సమక్షేత్రము, శతృక్షేత్రము, అధి శతృక్షేమ్రు, నీచము మొదలగు సామాన్య స్థానములు కలుగుచున్నవి. సూర్యాది గ్రహములు, అశ్వన్యాది నక్షత్రములను కల్పించి వాటి అధిపతులను సంకల్పించి సకల చరాచర ప్రపంచము, అందు మూలము సృష్టి, స్థితి, సంహార కర్త ఐన ఈశ్వరుడు భరించుచున్నాడు. ఈ ద్వాదశ రాశ్యాత్మకమైన కాల చక్ర అధిపతులు రవి, చంద్రులు దానము చేసినందున కుజాది గ్రహములకు స్థాన లబ్ధి కలిగినది.

సూర్యునిలో "సుషుమ్న" అనిపేరు కలిగి ఫలాన వర్ణమని నిర్ణయించుటకు అవకాశములేని ఒక గుణమున్నది. అటులనే చంద్రమండల త్రికోణమందు "కల్పన" అనెడి ఒక మహాశక్తి ఉన్నది. సుఘుమున ప్రకాశ ద్వారముగా సూర్య గోళమునుండి వచ్చిన ఆ జీవకారుణశక్తి చంద్రమండల త్రికోణమందు కల్పనా శక్తితో కలిసి ప్రపంచమునందు అనేక రూపాంతర ప్రాప్తి, నానావిధ చైతన్యములశక్తి జీవశక్తి ఝుడ శక్తి వస్తువులు నిర్మించుచున్నారు. ఇవి సూర్యునిలో, చంద్రునిలో ఉన్న అమృత కళ, విషకళ, ఆరోహణము, అవరోహణము, వృద్ధి క్షయము మూలముగా మూడు ప్రాకృతములై తీరును.

1. అమృత ప్రకృతి 2. విషప్రకృతి 3. మిశ్రమ ప్రకృతి ఇందు వీటి ఆరోహణ, అవరోహణము మొదలగునవి కల్గును. ఈ సూర్య చంద్రుల పరివర్తన మూలంగా వాని హెచ్చు తగ్గుల వలన యోగములు వాటిననుసరించి ఇతర గ్రహముల చలనము, బందము, బలా బలాములు కల్గును.

1. అమృత కళ అనగా జీవకళ 2. విషకళ ఈ రెండు సూర్యునిలో ఉన్ననూ త్రివిధముల ప్రకృతి మూలముగా ప్రపంచమునందు సుఖఃదుఃఖములు అడుగడుగునా మార్పు చెందును. జననమరణములు జరుగుటకు కారకులు గ్రహములైననూ అన్ని గ్రహముల కన్నా చంద్రునకు హెచ్చు ప్రాధాన్యత ఉన్నది. సర్వ జీవరాసుల ఓజస్సు చంద్రగోళమునుండి వచ్చినదే. చంద్రుని అమృత శక్తిననుసరించి వృద్ధి, క్షయములు కల్గును. వీటి ననుసరించే కామకళ, విషకళ, ఉన్మాదము, కాసరోగం (ఆయాసం) మొదలగు రోగములు, రక్తసంబంధ రోగములు కల్గుటకు కారణము.

శుద్ధపాడ్యమి మొదలు పౌర్ణమి వరకు అమృత కళ పెరుగును. బహుళ పాడ్యమి మొదలు అమావాస్య వరకు విషకళ అధిగమించును. జీవుల సుఖః దుఃఖచింతనలకు ఈ చంద్రకళలు ప్రధాన కారణము. సూర్యగోళములో ఉన్న జీవకారుణ శక్తి, చంద్రగోళములో ఉన్న కల్పనాశక్తి మూలముగా ఇతర గ్రహముల సంబంధము వలన గ్రహముల బలాబలములు, బలానుసారముగా యోగము యోగాన్ని అనుసరించి, సుఖఃదుఃఖములు. ఇవి అన్నియు దశ అంతర్దశ మూల ముగా సంప్రాప్తించును.

పుణ్యఫలము వలన ముక్తియు, పాపమూలంగా నరకము కల్గును. జన్మయందు నీవు నీ సంబంధులు కర్మఫలాన్ని గత జన్మలో అనుభవిస్తాము. ఆశ తీరని మానవుడు జన్మాంతర కృతమైన పుణ్యాపాప కర్మలు అనుభవించుటకు మరల మరల జనన మొందుచున్నాడు. ఆశ లేక మరణించిన వానికి మరు జన్మవుండదు.

ఈ 'బృహత్ జాతకపద్ధతి' అను గ్రంథము కేరళ దేశములో ప్రశస్తమైనది. 18 విధముల హోరాశాస్త్రములు 12 విధముల జాతకపద్ధతులున్నవని మా గురుదేవులు నాకు చెప్పియున్నారు. అందులో ఈ 'బృహత్ జాతక పద్ధతి' అవంతి (ఉజ్జయిని) దేశస్తుడు ఆదిత్య దాసుతనయుడు సాక్షాత్తు వరాహమిహిరాచార్యుల ప్రణీతమైనది. ఇతను క్రీ.శ. 7వ శతాబ్ధమువాడు. ఇతర గ్రంథముల క్రోడీకరణతో ఈ బృహత్ జాతకము తెలుపబడినది. ఇందు నవగ్రహములేగాక అప్రకాశ గ్రహములైన దూమాది పంచగ్రహములగూర్చి వివరముగా తెలుపబడినది. నవగ్రహముల పుత్రులైనకాలుడు, అర్ధప్రహర, యమకంతక, యామశుక్ర, మాంది గూర్చి వివరముగా తెలుపబడినది. పంచాంగ ఫలములతోపాటు దశాఫల విశేషములు, భుక్తి విశేష ములు, అంతర్దశ, విదశా ఫలములు వివరముగా తెలుపబడినవి. పరాశర, గార్గి, యవన, పరమేశ్వర పద్ధతికూడా ఇందులో మిళితమై ఉన్నవి.

సాక్షాత్తు వరాహమిహిర ప్రణీతమైన బృహత్ జాతకమునకు భట్టోత్పల ఆచార్యునిచే ధశాధ్యాయి అను వ్యాఖ్యానము వ్రాయబడినది. ఈ దశాధ్యాయి చదివి అర్థము చేసుకొనలేని వారు బృహత్ జాతకమునకు వ్యాఖ్యానము వ్రాయుటకు చాల ప్రయాసపడవలయును. జ్యోతిషశాస్త్రమునకు వ్యాఖ్యానము వ్రాయుటకు సంస్కృత పరిజ్ఞానము మాత్రమే చాలదు. జ్యోతిషశాస్త్ర పరిజ్ఞానము కూడా అవసరము. ఈ ప్రశ్నమార్గ గ్రంథమునందు ఆచార్యుడు అధికభాగం బృహత్ జాతకమును అనుసరించి వ్రాసినారు. ఇందులో ఉన్న విషయములన్నియు ఎక్కువగా బృహత్ జాతకమునుండి స్వీకరించినదే. జ్యోతిష పండితులకు పూర్తి జ్ఞానము, గుణము కలగాలనెడి అభిప్రాయముతో అందుకొరకు ప్రజలందరికి ఉపయుక్తము అగుటకు ఈ గ్రంథము తెలుగు అనువాదము చేయుచున్నాను. ఈ శాస్త్ర వ్యాఖ్యానము చదివి అర్థము చేసుకున్న యెడల సర్వ సందేహములు తీరును.

శ్రీమద్భగవద్గీతకు అనేక వ్యాఖ్యానములున్నట్లే ఈ సంస్కృత గ్రంథమునకు అనేకమంది వ్యాఖ్యానాలు చేసినారు. తెలుగులో ఈ వ్యాఖ్యానము లేనందున తెలుగు జ్యోతిషపండితుల కోరికమేర జ్యోతిష గ్రంథముల కొరత తీరాలనెడి ఉద్దేశ్యముతో ఈ గ్రంథము తెలుగు అనువాదము చేయబడినది. నిర్మల బుద్ధి గలవారు, పక్షపాత రహిత జ్యోతిష పండితులు, జ్యోతిష విద్యార్థులు ఈ గ్రంథమును చదివి విపులముగా అర్థము చేసుకొనగలరు.

ఈ గ్రంథమునందున్న మూలశ్లోకములన్నియు సంస్కృతమున నున్నవాటి స్థానే వాటి తాత్పర్యములు ఇందు పొందుపరచబడినవి. ఈ తెలుగు వ్యాఖ్యానము చదివిన జ్యోతిషశాస్త్రజ్ఞులకు జ్ఞానము ధనము, కీర్తి లభించాలని ఆశిస్తూ సజ్జన సమక్షములో ఈ గ్రంథము ఆవిష్కరణ చేయుచున్నాను.

ఈగ్రంథఅనువాదము మరియు ముద్రణకు సహకరించిన నా ప్రియ శిష్యుడు అలుగుల శెట్టి ఉమామహేశ్వరరావు, ఇంకనూ విన్నకోట శ్రీనివాస్ గార్లకు భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యములు ప్రసాదించుగాక!

**కృషితో నాస్తి దుర్భిక్షమ్**

**సర్వేజనా స్సుఖినోభవంతు.**

గుంటూరు — సజ్జన విధేయుడు

4-2-1996 — **P. K. సుదర్శన్**

# విషయసూచిక

1వ అధ్యాయము

గురుస్తుతి, దేవతాస్తుతి, జాతకక్రమము 8

2వ అధ్యాయము

చంద్రవేళ, చంద్రక్రియ, చంద్రావస్త,

అంగాదిత్యాది ఫలము, తిథి దేవతలు, వారదేవతలు

గ్రహ షడ్వర్గ ఫలము, ద్రేక్కాణఫలము,

హోర, నవాంశ, త్రింశాంశ, ద్వాదశాంశ, క్షేత్రఫలములు 11

3వ అధ్యాయము - పంచాంగ ఫలము, వార, నక్షత్ర ఫలము 20

4వ అధ్యాయము - ధూమాది స్ఫుటము, ఫలములు, గుళిక స్థితి ఫలము

గ్రహ ఆశ్రయరాశి ఫలములు 34

5వ అధ్యాయము - గ్రహ భావఫలము 52

6వ అధ్యాయము - పంచ పురుష మహాయోగములు,

సునఫాదియోగములు 66

7వ అధ్యాయము - జాగృతాది అవస్థలు 89

8వ అధ్యాయము - అష్టక వర్గు ఫలము 105

9వ అధ్యాయము - భావ నిరూపణము 148

10వ అధ్యాయము - నక్షత్ర దశా క్రమము 157

11వ అధ్యాయము - చంద్ర దశా ఫలము 210

12వ అధ్యాయము - కుజదశా ఫలము 217

13వ అధ్యాయము - రాహు దశా ఫలము 225

14వ అధ్యాయము - గురు దశా ఫలము 232

15వ అధ్యాయము - శని దశా ఫలము 240

16వ అధ్యాయము - బుధ దశా ఫలము 248

17వ అధ్యాయము - కేతు దశా ఫలము 256

18వ అధ్యాయము - శుక్రదశా ఫలము 260

19వ అధ్యాయము - దశా ఫల విశేషములు 268

20వ అధ్యాయము - ఆయుర్దాయము 273

21వ అధ్యాయము - నవగ్రహ విదశా ఫలములు 280

హరిశ్రీ గణపతయేనమః

ఓం శ్రీ గురుభ్యోనమః

# వరాహమిహిర జాతకపద్ధతి

## బృహజ్జాతక పద్ధతి

### 1వ అధ్యాయము

### గురు స్తుతి, దేవతాస్తుతి, జాతక క్రమము

వేద వేదాంగాది విద్యోపదేష్ట అయిన గురువును విఘ్న నాయకుడైన గణపతిని తన ఇష్టదేవతను సూర్యాది గ్రహములను నమస్కరించి జ్యోతిర్విధులు జాతకము వ్రాయుటకు ఉపక్రమించవలెను. జ్యోతిషుడు ముందుగా మంగళ శ్లోకము క్రింది విధముగా వ్రాయవలెను.

"బ్రహ్మ-సరస్వతి, పార్వతీ-పరమేశ్వరులు, లక్ష్మీ-నారాయణులు, దేవతలందు ఇంద్రాణి, దేవేంద్రుడు, పంచభూతములు, అష్టదిక్పాలకులు, సూర్యాది నవగ్రహ దేవతలతో కలసిన సుబ్రహ్మణ్యస్వామి ఈ జాతకుని రక్షింపవలెను."

తదుపరి జనన సమయము, తారీఖు, మాసము, సంవత్సరము, కలిదినము, జాతకుని పేరు వ్రాయవలెను. తిథి, వార, నక్షత్ర, యోగ కరణములతోపాటు జన్మరాశి, జన్మలగ్నము ఆదిత్యాది నవగ్రహములను, గుళికస్థితి, మాంది, ఉపగ్రహములు, నవగ్రహ స్ఫుటము (డిగ్రీలు), భావస్థితి, అంశచక్రము, షడ్వర్గ బలములు మొదలగునవి వ్రాయవలెను.

| | |
|---|---|
| రవి | : సూర్య, ప్రాణ, పితృకారకో రవిః |
| చంద్ర | : మనో, మాతృకారకో చంద్రః |
| కుజ | : భ్రాతృ, సత్, అదికారకో కుజః |

---

**మేష లగ్నమున పుట్టినవానికి చతుర్థ పంచమాధిపతుల సంబంధము రాజయోగము.**

బుధ : విద్య, మాతుల (మేనమామ) కారకో బుధః

గురు : బుద్ధి, సంతాన కారకో గురుః

శుక్ర : కళత్ర, భోగకారకో శుక్రః

శని : దుఃఖ, మృతికారకో శనిః

కేతు : మాతామహకారకో కేతుః

ఈ గ్రహములకు ఇంకనూ అనేక కారకత్వములు ఉన్నవి.

శని, గురువు, జన్మించిన సంవత్సరము, మాసము, తారీఖు, చంద్రరాశి నక్షత్ర ఘడియలు, దినరాశి విభాగం, ప్రాణం (ప్రాణం (ఉదయము) (లగ్నము), పూర్వాహ్నము, మధ్యాహ్నము, అపరాహ్నము, సాయహ్నము, కాలవిభాగము చేయ వలెను.

రాత్రి జన్మించిన యెడల ఆది రాత్రి, మధ్యరాత్రి, అపరరాత్రి అనియు, లగ్నమందు గుణించిన, ఘడియ విఘడియలు, తిధి ఘడియ విఘడియలు, కరణము ఘడియ విఘడియలు, నిత్యయోగము, అందు గుణించిన ఘడియ విఘడియలు, జన్మలగ్నం, స్త్రీ పురుష విభాగం అన్నియూ వ్రాయవలెను. పైన చెప్పినవి ముందు వెనుకలకు కూడా వ్రాయవచ్చు.

తదుపరి నక్షత్రముల మృగము, వృక్షము, పక్షి, భూతగణము, యోని, నక్షత్రదేవత, వారదేవత, కరణదేవత, యోగదేవతలను కూడా వ్రాయవలెను. తదుపరి చంద్రవేల, చంద్రక్రియ, చంద్రావస్థయూ వాటి ఫలములూ, అంగాదిత్యాది ఫల మూలూ వ్రాయవలెను.

తదుపరి సూర్యాదిగ్రహము షడ్వర్గములు వాటి ఫలితము, వారము, నక్షత్రము, తిథి, కరణము, నిత్యయోగము, వీటి పంచాంగ ఫలములు. సూర్యాది గ్రహములు ఏ రాశియందు ఉన్నవో వాని ఆశ్రయరాశి ఫలము, భావఫలము, లగ్నఫలము, లగ్న అంశక ఫలము, గ్రహయోగ (కలయిక) ఫలము, దృష్టిఫలము, అష్టకవర్గు ఫలము ఇవి అన్నియూ క్రమేణా వరుసక్రమములో వ్రాయవలెను.

తదుపరి దశాఫలములు, ఒక్కొక్క దశలోనున్న భుక్తి ఫలములు, సూక్ష్మ దశ, ప్రాణదశ, వీటి ఫలితములు విస్తరించి సంగ్రహించి వ్రాయవలెను. సాధారణ ముగా నక్షత్రదశ, కాలచక్రదశ ప్రధానముగా వ్రాసిననూ ఉచ్ఛనీచ దశ (పిండదశ), నిసర్గదశ, జీవశర్మదశ, అంశకదశ, అష్టక వర్గదశ, రశ్మిదశ, ఇటుల ఆయుర్దాయ

దశల తదుపరి నిర్యాణదశ, ఆదానదశ, ఉత్పన్నదశ, మృత్యుదశ, గుళికదశ మొదలగు అనేక దశలు కూడా ప్రసిద్ధములే.

తదుపరి జాతకుని తల్లిదండ్రుల నిర్యాణకాలం, పుత్ర ఉత్పత్తికాలం, వివాహకాలము, సహోదరాది మిత్రజన గుణదోషములు, ధనము, భాగ్యము, లాభము, కుటుంబము, వృత్తి, జాతకుని స్వంత గుణదోష ఫలములు, నిర్యాణ కాలము, నిర్యాణశని, నిర్యాణ గురువు, నిర్యాణ కాల సూర్యచంద్ర లగ్నములు వరుసగా వ్రాయవలెను.

బృహజ్జాతక పద్ధతి 1వ అధ్యాయము సమాప్తము.

# వరాహమిహిర జాతకపద్ధతి

# బృహజ్జాతక పద్ధతి

## ౭వ అధ్యాయము

## చంద్రవేళ, చంద్రక్రియ, చంద్రావస్త, అంగాదిత్యాది ఫలము, తిథి దేవతలు, వారదేవతలు, గ్రహషడ్వర్గ ఫలము, ద్రేక్కాణ ఫలము, హోర, నవాంశ,త్రింశాంశ, ద్వాదశాంశ, క్షేత్రలగ్నఫలములు

**చంద్రావేళా ఫలములు :**

ఒక నక్షత్రము సుమారు 60 ఘడియలు ఉండును. ఒక నక్షత్రమునకు 36 చంద్రవేళలు ఉండును.

అనగా 60 ఘడియలు/30 చంద్రవేళలు = 1 ఘడియ 40 విఘడియలు ఒక చంద్రకళ. ఇటుల 36 చంద్రమేళా ఫలములున్నవి.

నక్షత్రము ప్రారంభమైన మొదటి 1 ఘడియ 40 విఘడియలలోపు జననమైన శిరోరోగము తలనొప్పి ఫలము. 2వ చంద్రవేళ సంతోషము ఫలము. 3యజనం; 4 సుఖస్థితి; 5 నేత్రరోగం; 6 సుఖీతత్వము; 7 స్త్రీభోగము; 8 కఠినజ్వరము; 9 స్వర్ణాలంకారము; 10 ఏడుపు; 11 విషభోజనము; 12 స్త్రీ సంగమము; 13 ఉదరరోగము; 14 జలక్రీడ, హాస్యము, చిత్రలేఖనము; 15 కోపము; 16 నాట్యము; 17 పెరుగన్నము ఇష్టము; 18 నిద్ర; 19 పాటలుపాడుట; 20 దంతరోగము; 21 కలహము; 22 ప్రయాణము; 23 ఉన్మత్తత; 24 జలములో మునుగుట; 25 విరోధము; 26 శాంతవృత్తి; 27 స్థానప్రాప్తి; 28 క్షుద్బాధ; 29 శాస్త్రలాభము; 30 స్వతంత్రము; 31 సభాప్రాప్తి; 32 యుద్ధము; 33 పుణ్యకర్మములుచేయుట; 34 పాపకర్మలుచేయుట; 35 క్రూరకర్మలు చేయుట; 36 ప్రాజ్ఞులు.

---

ఒక చంద్రవేళ ఒక ఘడియ 40 విఘడియలు అనగా 40 నిమిషములు.

చంద్రక్రియలు మొత్తము 60 ఉన్నవి. అనగా 1 ఘడియకు ఒక చంద్ర క్రియ అనగా 24 నిమిషములు ఉండును.

నక్షత్ర ప్రమాణమును 60తో భాగించగా మొదటి భాగమందు జననమైన 1. స్థానభ్రంశము ఫలము; 2వ భాగమందు జననమైన తపస్సు; 3. పరస్త్రీ ఆసక్తి; 4. దొంగతనము చేయుట; 5. గజశ్రేష్ట ఆరోహణము; 6. సింహాసనాధిపతి; 7. రాజు; 8. శత్రుంజయుడు; 9. దండనాయకుడు; 10. గుణవంతుడు; 11. నిష్ప్రాణుడు; 12. తలపగులట; 13. చేతులు, కాళ్ళు తెగుట; 14. బంధనము; 15. వినాశము; 16. రాజు; 17. వేదాధ్యయనం; 18. నిద్ర; 19. సుచరిత్రాన్ని స్మరించువాడు; 20. ధర్మంచేయువాడు; 21. కులీనత; 22. నిధి దొరకుట; 23. త్రాసుని ధరించువాడు;(వ్యాపారి) 24. వ్యాఖ్యాత; 25.శత్రుహంత; 26. రోగి; 27.శత్రుంజయుడు; 28. స్వదేశభ్రష్టుడు; 29. సేవకుడు; 30. ధననష్టముకలవాడు; 31. ఆస్థాని (ప్రముఖుడు); 32. మంచి ఆలోచన కలవాడు; 33. అన్యభూమిని భరించువాడు; 34. భార్యాయుక్తుడు; 35. గజభీతి; 36. యుద్ధభీతి; 37. అతిభీతి; 38. దాక్కొనినవాడు (రహస్యజీవి); 39. అన్నదానము చేయుట; 40. అగ్నిని రక్షించువాడు; 41. ఆకలి కలవాడు; 42. అన్నభోగి; 43. సంచారి; 44. మాంసభక్షకుడు; 45. శస్త్రక్షతుడు; 46. కందుక క్రీడాయుక్తుడు; 47. వివాహ యుక్తుడు; 48. జూదరి; 49.రాజు; 50. దుఃఖితుడు; 51.శయ్యాస్థితుడు; 52. శత్రువులను సేవించువాడు; 53. బంధువులు కలవాడు; 54. యోగాభ్యాసి; 55. భార్యా సహితుడు; 56. మృష్టాన్నభోజి; 57. క్షీరభోజి; 58. పుణ్యము చేయువాడు; 59. స్వస్థుడు; 60. సుఖి, ఇటుల చంద్రక్రియలు 60 ఉన్నవి.

చంద్ర అవస్థలు 12 ఒక నక్షత్ర ప్రమాణమునకు 12 చంద్రావస్థలు వచ్చును. 60 ఘడియలు/12 చంద్రావస్థలు=5 ఘడియలు అనగా 2 గంటలు.

మొదటి చంద్రావస్థలో జన్మించిన అన్యదేశ వాసము ఫలము 2. మహారాజ పాదాశక్తి 3.ప్రాణహాని 4. రాజత్వము 5. స్వకులాచార ఇష్టము. 6. రోగము 7. ఆస్థానస్థితి 8. భయము 9. ఆకలిబాధ 10. యువతిని వివాహము ఆడువాడు. 11. మనోహరమగు శయ్యాసౌఖ్యము 12. మృష్టాన్నభోజి.

**అంగాదిత్య ఫలము :**

జననకాలమందు రవియున్న నక్షత్రము మొదలు 3 నక్షత్రములలో జన్మ నక్షత్రమువచ్చిన అంగాదిత్యుడు శిరస్సునందు ఉండును. తదుపరి 3 నక్షత్రములు

ముఖము, మరల 5 నక్షత్రములు ఉదరము, తదుపరి 8 నక్షత్రములు చేతులు. మిగిలిన 8 నక్షత్రములు పాదములందు స్థితిచేసి ఉండును.

శిరస్సునందు అంగాదిత్యుడున్న రాజు, ముఖమునందు అంగాదిత్యుడు ఉన్న వాక్పతి, ఉదరమునందు అంగాదిత్యుడున్న ధనవంతుడు చేతులందు అంగాదిత్యుడున్న ధనహీనుడు, పాదములందు అంగాదిత్యుడున్న సంచారి.

నక్షత్రములు మృగములు, వృక్షము, యోని, నిత్య పంచాంగమునందు ఉన్నందున ఇచట ఉదహరించుటలేదు.

**తిథి దేవతలు :**

శుక్ల, బహుళ ఈ రెండు పక్షములందు పాడ్యమి మొదలు చతుర్దశి తిథివరకు క్రమేణ 1. అగ్ని 2. బ్రహ్మ 3. పార్వతి 4. గణపతి 5. సర్పము 6. సుబ్రహ్మణ్యుడు 7. ఆదిత్యుడు 8. శివుడు 9. దుర్గ 10. యముడు 11. విశ్వదేవతలు 12. హరి 13. విష్ణువు 14. మన్మధుడు పౌర్ణమికి చంద్రుడు, అమావాస్యకు పితృదేవతలు నాధులు అగుదురు.

**వారదేవతలు :**

ఆదివారమునకు శివుడు, సోమవారమునకు దుర్గ; మంగళ వారము సుబ్రహ్మణ్యము, బుధవారము విష్ణువు, గురువారము బ్రహ్మ, శుక్రవారము లక్ష్మి, శనివారము కుబేరుడు (వైశ్రవణుడు) వారదేవులు అగుదురు.

ఈ వారాధిపతులను నిత్యము ప్రార్థించిన సర్వశుభములు కల్గును. వారివారి జన్మనక్షత్రములకు చెప్పబడిన మృగము, పక్షి, పృక్షము, దేవతలను స్మరించిన వంద నము చేసిన ఆయువు సిరి, సుఖము మొదలగునవి కలుగును. ఆయుష్షుకావలెనని కోరువారు వారివారి జన్మనక్షత్రములకు చెప్పిన చెట్లను జంతువులను, పక్షులను చంపుటగాని, ఛేదించుటగాని చేయరాదు.

**షడ్వర్గములు :**

ద్రేక్కాణ, హోర, నవాంశ, త్రింశాంశ, ద్వాదశాంశ, క్షేత్రము (రాశి) ఈ ఆరు షడ్వర్గులు.

**షడ్వర్గ ఫలములు :**

సూర్యద్రేక్కాణమందు జన్మించినవారు తీక్షణబుద్ధి కలవాడు ప్రధాన జనులను సేవించువాడు. పైత్య ప్రకృతి, కంటిజబ్బు, వెంటనే కోపము వచ్చువాడు.

చంద్ర ద్రేక్కాణమందు జన్మించిన సుఖము, పుత్రులు, సంపద, అభిమానము, శౌర్యముకలవాడు. స్త్రీలను ఆశ్రయించువాడు, విజయుడు, నాయకుడు అయి జీవించును.

కుజ ద్రేక్కాణమందు జన్మించిన కోపిష్టి, పాపకర్మలు చేయువాడు, సాహసి, బంధువులను ద్వేషించువాడు, మంచివేషము కలవాడు, సన్నని నడుము కలవాడు అగును.

బుధ ద్రేక్కాణమందు జన్మించినవారు మంచి మాటకారి శిల్ప కళాజ్ఞానం కలవాడు, మంచి శరీరం సౌభాగ్యం కలవాడు, నయము వినయము ప్రసిద్ధి కలిగి స్వజన శ్రేష్టుడుగా యుండును.

గురు ద్రేక్కాణమందు జన్మించినవాడు కులముఖ్యుడు, అతిబుద్ధి కలవాడు, దేవ బ్రాహ్మణభక్తుడు, అనేక గుణ సంపన్నుడు ఎల్లప్పుడూ ద్రవ్యలాభం గలవాడు అయి ఉండును.

శుక్ర ద్రేక్కాణమందు జన్మించినవాడు మంచి శరీరము ప్రసిద్ధి, అభిమానము, శౌర్యము, సంతోషము సుఖము మంచిభార్య కలవాడు కులశ్రేష్టుడు అగును.

శని ద్రేక్కాణమందు జన్మించినవాడు పిశునుడు, మలినుడు, దరిద్రుడు, కఠిన మాటలు పలుకువాడు, శోషించిన శరీరము కలవాడు. దాస్యముతో ఉపజీవనము కలవాడు అగును.

**హోరాఫలము :**

సూర్యహోరలో జన్మించినవాడు శూరుడు, అభిమాని బుద్ధిమంతుడు, పాపాచారములు కలవాడు సర్వకర్మములు ఆరంభించువాడు, బలవంతుడు, కర్కశ దేహము ఉండును.

చంద్రహోరలో జన్మించిన సౌందర్యమైన శరీరము కలవాడు, శుద్ధ ఆత్మయు ముఖ ప్రసన్నతయు, స్త్రీజనుల కార్యమందు ఇష్టము కలవాడు అయి ఉండును.

**నవాంశ ఫలము :**

రవి నవాంశమందు జన్మించిన అల్పక్లేశములు, శూరుడు, పైత్యరోగి, స్వతంత్రుడు ఎల్లప్పుడూ ఉత్సాహము కలిగి ఉండును.

చంద్ర నవాంశయందు జన్మించిన యెడల అందమైన కళ్లు, మంచిమాటలు పలుకువాడు, తెలివికలవాడు, సజ్జనులయందు ఇష్టము, సుఖము, పశుసంపద కలవాడు అగును.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Varahamihira+Jataka+Paddhati**

* * *